

# అనుభవాలకు ఆదికావ్యం

◆ కె. కె. రఘునందన్ ◆

సృష్టిలోని ప్రతి ఒక్కరూ... ఎన్నో అందమైన ఊహాలతో సుందర జగత్తులో తేలియాడాలనే తపనతో... ఉవ్విళ్ళూరే వాంఛలతో తనక్కాబోయే వారితో తీపి అనుభవాలను పంచుకోవాలన్న తహతహతో... ఎన్నో ఆశలతో నిరీక్షించే రోజు...

తొలిరేయి...

రోజంతా పెళ్ళిపనుల ఒత్తిడి వల్ల అలసిసోలసిన అమ్మలక్కలు... ఆ క్రొంగ్రొత్త జంటను ఎంత తర్వగా లోనికి పంపి బడలిక తీర్చుకుందామని ఎదురు చూస్తున్నారు.

పురోహితుడి మంత్ర పఠనం పూర్తయ్యింది.

పెళ్ళికొడుకు తెల్లని లాల్చీకి పులుముకున్న సెంటు పరిమళం గుప్పెుక్కిస్తోంది.

"మరి కొంచెం సెంటు నువ్వు రాసుకో... దెబ్బకి మతిపోవాలి" అంది ఒకావిడ. అరవింద పట్టుచీరకు సెంటు అమితంగా రాసింది.

"జాగ్రత్తే అమ్మడూ..." జాగ్రత్తలు చెప్పటానికి ఒక నడివయసామె ఓవారగా తీసుకుని వెళ్ళి గుసగుసలాడింది. సన్నని దరహాసం చిందిస్తునే వారించింది అరవింద.

"అపుడే సిగ్గయితే ఎట్లా? ఇంగా ముందుంది ముసళ్ళ పండుగ" ఎవరో ఒక ముసలామె వేసిన జోకుకి ఫక్కుమన్నారంతా.

"మరెందుకాలస్యం పద..." ఒక స్త్రీ ముందుకు తోసింది.

ఆ ఊపుకి అరవింద గదిలో తూలి పడబోయి నిలద్రొక్కుకున్నది. గుండెలు దడదడ లాడాయామెకు.

పందిరి మంచం మీద దొరబాబులా దర్జాగా, ఠీవీగా కూర్చున్నాడు పెళ్ళికొడుక నరేంద్ర.

నరేంద్ర మనసెందుకో అలజడిగా వున్నది. మగాడిగా అతనిలో సాహసం, ధైర్యం వున్నా... ఏదో ఒక శక్తి వెనకడుగు వేయిస్తున్నట్లు భయం... నిర్లిప్తత...

వంకా తిరుగుతున్నా ఉక్కపోతగా వుంది. మెత్తటి పాల మీగడ లాంటి ప్రక్క మీద ఇబ్బందిగా అటు ఇటు కదిలాడు. మల్లెపూలు తమని ఎపుడు నలిపేస్తారోనన్నట్లు భయం భయంగా చూస్తున్నాయి.

"స్వీట్ డ్రీమ్స్ గలీబులున్న తలగడలు తమని పావనం చేయండి క్రొత్త దంపతుల్లారా..." అని ప్రార్థిస్తున్నట్లున్నాయి.

నరేంద్ర ఆలోచనలు వంకాలా తిరుగుతున్నాయి.

సినిమాలో ఇటువంటి సన్నివేశాలు అత్యద్భుతంగా చిత్రీకరిస్తారు. తొలిరేయిని ఒక అపురూప కార్యక్రమంగా బ్రహ్మాండంగా చూపిస్తారు.

ఎపుడో తన మిత్రుడు బుద్ధరాజు చెప్పినట్లు గుర్తు. "ఒరే అనుభవం వున్నవాడ్ని చెబుతున్నా వినుకో... ఫస్ట్ నైట్ ఎదురైనపుడు నీకే తెలుస్తుంది. అమ్మడు ఎపుడూ సిగ్గు పడుతూనే వుంటుంది. నువ్వే ముందడగు వేయాలి."

చిన్నగా నవ్వుకున్నాడు నరేంద్ర. అరవింద ఇంగా అలాగే తటస్తంగా వుంది. ఒక్కోక్షణం ఆమె సన్నని గాలికి కంపించే లతలా అదురుతుంది పరిస్థితి అయోమయంగా అనిపిస్తోంది.

ఆ గదిలో ఇద్దరూ కలిసే వున్నా... ఇద్దరూ ఎవరి మటుకు వారు ఒంటరిగా వున్నారు.

ఎందుకో... ఈ సాంప్రదాయల మీద ఒక్కసారి విసుగు పుట్టింది నరేంద్రకు.

ఇదివరలో ఒక్క పిసరు కూడా పరిచయం లేని స్త్రీ పురుషని ఒకే పంజరంలాంటి గదిలో బంధించి... మీరిద్దరూ స్వర్గసుఖాలను జుర్రుకోండ్రా అనటం... అదోక సంప్రదాయమా... నాన్సెన్స్... నరేంద్ర హృదయంలో ఏహ్యాభావం పొడసూపింది. మనసంతా వెగటయ్యింది. కనీసం తన దిశ పరికించి చూడనయినా లేదు.

అటువంటి అమ్మాయిని తాను...

ఇంక ఆలోచించలేకపోయాడు.

ఒకప్పుడు... తొలిరేయి గురించి కమ్మటి కబుర్లు తనతో కొందరు మిత్రులు ముచ్చటిస్తుంటే... తన ఎదలో కోటి వెన్నెలలు విరబూసేవి.

అమ్మాయి... అబ్బాయి మాట్లాడుకోవటం... ఒకరినొకరు అర్థం చేసుకుని వలపు పంటలను పండించుకోవటం... తరువాత సుఖాల

అంచులలో తేలిపోవటం... ఇవన్నీ ఒట్టి అబద్ధాలా... తన మిత్రులు తనకి కట్టుకథలల్లారా...

అతనిలో ఏదో ఎగోని...

నెమ్మదిగా మంచం దిగాడు నరేంద్ర. టీపాయ్ పైన పాలగ్లాసు స్వచ్ఛమైన పాలరాతి దేవతా మూర్తిలా ప్రకాశిస్తోంది. గోడలపైనున్న రాధాకృష్ణుల బొమ్మలు శృంగారాన్ని నుతి మెత్తగా చాటుతున్నాయి.

ఈ ఏర్పాటు దేనికి? తమని ఉద్యుక్తుల్ని చేయటానికి... తమ పరువాలలో సెలయేర్లు పొంగించటానికి.

కాని, ఈ రేయి... ఈ అమ్మాయి... బెల్లం కొట్టిన రాయిలా ఉందేమిటి? ఇంక లాభం లేదు. పాలగ్లాసు అందుకోవటానికి వెళ్ళాడు. బయట కిలకిలలు వినిపిస్తున్నాయి. ఇదో శాడిజం. ఇరువురిని ఓ గదిలో బంధించటమే కాక వారేం చేస్తున్నారో చూసి తరించాలనే వెర్రి వ్యామోహం ఒకటి...

ట్రాష్...

లోపలి డోర్ కర్టెన్‌ను సర్రున లాగాడు నరేంద్ర. పాలగ్లాసులో సగం త్రాగాడు. చల్లారిపోయి చప్పగా వున్నాయి. పాలగ్లాసు అరవింద మృదు హస్తాలలో ఉంచాడు. నరేంద్ర ఇచ్చిన గ్లాసుని అందుకోబోయి ఆతృతతో ఒణికి పోయి... క్రింద పడేసింది.

ఒట్టి పల్లెటూరు బడుద్ధాయి.

నరేంద్రలో ఒక రకమైన విసుగు... చిరాకు... "నాన్నా... నేను పట్నం అమ్మాయిని చేసుకుంటాను. ఒకరికొకరం చదువుకున్న వాళ్ళం కావటం వల్ల అవగాహన వుంటుంది" మొర పెట్టుకుంటే వినిపించుకోలేదు తండ్రి.

◆◆◆◆◆

నరేంద్ర మనసెందుకో అలజడిగా వున్నది. మగాడిగా అతనిలో సాహసం, ధైర్యం వున్నా, ఏదో ఒక శక్తి వెనకడుగు వేయిస్తున్నట్లు భయం...

◆◆◆◆◆

"మహాలక్ష్మిలా వుంది. అయినా బోలెడు ఆస్తిపాస్తులున్నాయి. చదువుకున్న దోస్తే మాత్రం వుద్యోగం చేయించలేము కదా..." అని చెప్పాడు.

అంగీకరించక తప్పలేదు.

నరేంద్ర అటువైపు తల తిప్పాడు. ఒలికిన పాలను గ్లాసులోకి ఎత్తడానిరి ప్రయత్నిస్తుంది అరవింద. వారించాలనుకున్నాడు గొంతు పెగల్లేదు. భారంగా కణతలు రుద్దుకున్నాడు.

వాచీలో చిన్న ముల్లు ఒకటి దగ్గ... పెద్ద ముల్లు పన్నెండు మీద వున్నాయి. అంటే నగం రాత్రి ఏ సరదా లేకుండా ఉదాసీనంగా గడిచిపోయింది.

ఎందుకనో నరేంద్రకు ఆ వాతావరణం సహకరించటం లేదు. ఎక్కడో పెళ్ళి బాజా మ్రోగుతోంది. దానికి తగినట్లుగా నరేంద్ర గుండె స్పందిస్తోంది.

పోనీ తన దగ్గరకే రావటం లేదు. తను దగ్గరకెళితే దూరంగా వుంటుంది.



**ఈవారం కథ**

## హిందీలో రెండు తెలుగులో పన్నెండు లక్షలు



తెలుగులో ప్రస్తుతం నగ్మా బిజీ హీరోయిన్. నిర్మాణంలోనివే కాకుండా ప్రారంభం కావలసిన చిత్రాలు అరడజను వరకు ఉన్నాయి. హిందీలో చిత్రాల్లోకంటే తెలుగులో నగ్మా అత్యధిక పారితోషికం తీసుకుంటోంది. హిందీ చిత్రంలో నటిస్తే నగ్మా కేవలం రెండు లక్షల రూపాయలే. తెలుగులో మాత్రం పన్నెండు లక్షలు తీసుకుంటున్నట్లు తెలిసింది. ఉత్తరాది అమ్మాయి అనే క్రేజుతో మన నిర్మాతలు ఆమెకి పోటీలుపడి రేటు పెంచారు. అంతే కాకుండా హిందీ చిత్రాల్లో నగ్మా ఎక్స్‌పోజింగ్‌కి ఒప్పుకుంటుంది. తెలుగులో మాత్రం పైట జారనీయదు. నిర్మాతలకు సహకరించే పద్ధతి అంతంత మాత్రమే. తెలుగులో ఎంతో మంది అవకాశాలకోసం ఎదురు చూస్తుండగా నగ్మా కోసం నిర్మాతలు పోటీలు పడటం వింతగా ఉంది.

—నారాయణరాజు

పలుకే బంగారమాయె...

కాళ్ళు పీకులు పెడతాయనేనా లేకుండా నిల్చునే వుంది. ఆ అమ్మలక్కలు యిదేనా ఈమెతో గుసగుసలాడి నూరిపోసింది. ఈ రీతిగానేనా భర్తతో నడుచుకోమన్నది.

అంతరంగ సంఘర్షణ.

నరేంద్ర నెమ్మదిగా నడిచి... అరవిందను చేరాడు.

ఆమె ముందుకు కొద్దిగా నడిచింది.

కాలి అందెలు ఘల్లు ఘల్లు మన్నై.

భుజం మీద చేయివేసాడు. దగ్గరగా తీసుకుని పొదివి పట్టుకున్నాడు... మృదువుగా చేతుల్ని తొలగించింది. 'షాక్' తగిలినట్లుగా వులిక్కిపడ్డాడు.

ఎందుకిలా ఔతోంది... వేడిలా బెదిరిపోతుందేమిటి? ఎక్కడ వుంది లోపం? తన ప్రక్కన హేయంగా వుందా?? తను మొరటుగా ప్రవర్తించాలని చూడ్డంలేదే...

అసలీ అనుభవం ప్రతి ఒక్కరికీ ఎదురయ్యేదేనా? లేక తమ మధ్య ఏదయినా అపశృతి తొంగి చూస్తుందా...

టేపు రికార్డర్ ఆన్ చేసాడు. "పవళింపు సేవకు వేళాయెరా... స్వామీ..." ఎవరో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేసెట్ పెట్టారు. పెద్ద లైటు ఆర్పి... మత్తయిన నీలి లైటు వేసాడు. గదంతా లేత వెన్నెలలా పరుచుకుందా కాంతి.

మరల నరేంద్రలో ఆలోచనలు మెదడును తొలుస్తూ... ఆమెతో తాను గుసగుస లాడాలని... ఏవేవో ప్రశ్నించాలని... మత్తయిన ఆమె జవాబులు విని సంబరపడాలని... ఆనంద ఝురిలో ఓలలాడాలని... యిలా ఎన్నెన్నో...

కానీ దీనికి విరుద్ధంగా సన్నివేశాలు నడుస్తున్నాయి.

ఆ సందర్భంలో నరేంద్రకు చిన్ననాటి మిత్రుడు మన్మధరావు జ్ఞప్తికొచ్చాడు.

వాడు పేరుకి తగ్గట్టు శృంగార పురుషుడు... మహారాజా కాలేజి విజయనగరంలో చదివేటపుడు... క్లాసు లెగ్గొట్టి వీధిలో అమ్మాయిల వెంట పడేవాడు. వాడికేరాఫ్ టెంపుల్‌స్ట్రీట్... పేరుకి ఆ వీధి పవిత్రమైనా పక్కా వ్యభిచారం జరిగేది. తనని చాలాసార్లు రమ్మన్నాడు. అటువంటి అసహ్యకరమైన పనులకు అరమైలు దూరం ఉండేవాడు తను.

"ఇదిగో గురూ... నువ్వు మడికట్టుకు కూర్చుని... ఆ వచ్చే భార్యామణితోనే నీ మొదటి వ్యవహారం సాగిద్దామని కమ్మని కలలు కంటూ కూర్చుంటే యింతేసంగతులు.. ముందు అనుభవం లేకపోతే నీ పాట్లు ఆ పరమాత్ముడు కూడా పడడు. రాత్రంతా వృధా అయిపోతుంది. నాకు ప్రివియస్ ఎక్స్‌పీరియన్స్ వుండబట్టే నా తొలిరేయి హాయిగా గడిచింది. డబ్బు పోయినా సరే అనుభవాలు పాఠాలు నేర్పుతాయి. గుర్తుంచుకో... ఎపుడయినా నీ మొదటి రేయి నేనన్న మాటలు నీకు తప్పక స్ఫురణకొస్తాయి" అనేవాడు.

ఆనాడు వాడన్న మాటలు హాస్యంగా అనిపించేవి. కాని, ఈనాడు అక్షరసత్యాలు... ఈ పరిస్థితే వుదాహరణ. తను అనుభవశూన్యుడవబట్టేనా... మనోజ్ఞమైన ఈ రేయి ఇట్లా సాగింది.

నరేంద్రలో అసహనం... పరితప్తత. తీవ్రాలోచనల ఒత్తిడికి మనిస్తిష్కం మొద్దుబారిపోయింది. కళ్లు వాలి పోతున్నాయి.

అపుడు సరిగ్గా తెల్లవారు ఝాము నాలుగు.

❀ ❀ ❀ ❀ ❀

నరేంద్ర ఆలస్యంగా లేచాడు.

చెంబుతో నీళ్లు... వేపపుడక అందించింది మరదలు. పెరట్లో బావి దగ్గరకు నడిచాడు.

లోనుండి కొందరాడ వారి మాటలు వినిపిస్తున్నాయి.

"ఏమే ఏం చేసాడే రాత్రంతా... మే చూద్దామంటే లోపలొక కర్టెన్..: ఒకటి..."పగలబడి నవ్విందొకామె.

"అసల్నువ్వు సిగ్గు పడ్తున్నావు గాని... నేనైతే తెల్లారగానే శ్రీవారేం చేసారో పూస గుచ్చినట్లు చెప్పాను తెలుసా..." ఒకావిడ అరవింద చేత ఏదయినా చెప్పించాలని ప్రయత్నం.

ఏదయినా తీపి అనుభూతి వుంటేగదా చెప్పుకోడానికి?

నరేంద్ర రాక చూసి అమ్మాయిలంతా వేరే గదిలోకి తప్పుకున్నారు.

"ఏం... అల్లుడూ.... రాత్రి బాగా నిద్దర్పోసావా..." పెద్దత్తగారు కాఫీ అందిస్తూ అడిగింది.

అవిడంత హఠాత్తుగా, నిర్మొహమాటంగా అడిగే సరికి నరేంద్ర నివ్వెరపోయాడు. పేలవంగా నవ్వి వూరుకున్నాడు. అందరి చూపులూ తనవైపు విస్మయంగా చూడటం మహా ఇబ్బందిగా

అనిపించింది.

అపుడపుడు అరవింద... నరేంద్రకెదురయినా బిడియ పడుతూ తప్పుకు తిరిగింది.

ఆ రాత్రి పది గంటలు కాకుండా అరవిందను గదిలోకి పంపారు.

లోపలికి వచ్చి శిలలా నిల్చున్న ఆమెను చూసాడు నరేంద్ర. ఏ భావం లేదు. గంట గడిచినా మౌనమే శరణ్యమైంది యిరువురి నడుమ.

చికాకనిపించింది... బయట కెళ్ళి నిల్చున్నాడు. మన్మధరావు ఎదురుగా హేళన చేసినట్లు భ్రమ కల్గింది. అతని మాటలు ఆచరణలో పెట్టాలనిపించింది. తప్పని మనసొక వైపు హెచ్చరిక మొదలెట్టింది.

ఉచితానుచితాలు విడిచి పెట్టి కదిలాడు. ఆ అమ్మాయి ఏం చెప్పదు కదా... ఆ పల్లెటూరి బడుద్దాయి ఏం చెబుతుంది... ఒకసారి గదిలోకి తొంగి చూసి ఆమెకు వినిపించేట్లు 'బయటకెళ్ళొస్తా' అన్నాడు.

రోడ్డు మీద లైటు మసగ్గా వెలుగుతుంది.

రిక్షా పిలిచాడు... "పదండి సార్..." నల్లటి చీకటి లోంచి ఏవో సందుగొందులు త్రిప్పి ఓ పాత డాబా ఇంటి దగ్గర ఆపాడు.

రిక్షావాడు లోపలికి తీసుకెళ్లాడు.

ఏనుగుగా వున్నావిడ నరేంద్రను చూసి వళ్ళికిలించింది.

"బాబూ... లోపల అమ్మాయిలున్నారు చూసుకోండి" అని వారి తీసాడు రిక్షావాడు.

నిండా పదహారేనా లేని అమ్మాయి నరేంద్ర కంటికి ఇంపుగా తోచింది.

తీగలా నాజూగ్గా... విరిసిన పువ్వులా లలితంగా ఉంది. మిగతా వారు వెళ్ళిపోయారు.

ఆ వాతావరణం విడ్డూరంగా వుంది. భయంగా వుంది. నోరు చేదయినట్లు భావన.

తలుపేసి వచ్చింది. నీలి బల్బు వేసి పెద్ద లైటార్పింది.

ఆ అమ్మాయి పైట తీసేసింది.

ఎత్తయిన వక్షోజాలు సూది మొనదేరి నిగ్గుల్లా జాకెట్లోంచి స్పష్టంగా... చింపుకుని బయట కొచ్చేలా వున్నాయి.

అతన్ని సమీపించింది.

"ఏం క్రొత్తా... ఇదిగో... అలా వూరికే పందిరి మంచం ఉండటం నాకిష్టం లేదు... రా డార్లింగ్... క్రొత్తగా వచ్చిన వాళ్ళతో యిదే చిరాకు పద పద... ముఖం మీదకు వంగి ముద్దు పెట్టుకుని కూర్చున్న నరేంద్రను పట్టుకుని లేపింది.

యాంత్రికంగా లేచాడు.

అతనాశించిన అనుభవం అది కాదు...

"ఏంటలా ముసలాడిలా నీరయిపోతున్నావు... ఓహ్... నీక్కావలసినది నే కనిపెట్ట లేదనా..." అని అతన్ని వదిలి ఎదురుగా నిల్చున్నది.

అంతే... ఒకటే ఒకటి వస్త్రాన్ని విసర్జన చేసింది.

పద ఇంకా నాకవతల బోలెడు బేరాలున్నాయి" అతన్ని గట్టిగా వాటేసుకుని నలిపేసింది.

అయినా నరేంద్రలో చలనం లేదు.

ఒక్కసారిగా విదిలించాడు. స్తంభీభూతురాలయింది ఆమె. గట్టిగా కసరాలన్నంత ఆవేశం కల్గింది. నిజానికి ఏ మగాడూ కూడా ఆ క్షణం నరేంద్రలా ప్రవర్తించడమో... అతనిలో ఆవేశం ఆమెకు అర్థం కాలేదు.

ఈ లోగా ఎవరో గది తలుపులు బాదుతున్నారు.

గబగబ బట్ట లేసుకుని తలుపు తీసింది ఆమె.

"బాబూ... బేగెల్లిపోండి... పోలీసులొత్తన్నార్ట.." ఏనుగులాంటి ఆవిడ హెచ్చరించింది.

ముచ్చెమటలు పోసాయి నరేంద్రు. ఒక్కసారి బయటకు గెంతాడు. రోడ్డుమీద పరిగెత్తాడు.

చేరబడి అలుపు తీర్చుకున్నాడు. ఆయాసంతో కళ్ళు మూసుకున్నాడు.

అలుపు తగ్గాక అలని కనులు విడివడ్డాయి...

ఆ చాపపైన... తను తాళి కట్టిన భార్య అరవింద... గాలికెగిరిన ఆమె పైట... పూర్ణ కలశాల్లాటి వక్షద్వయం పచ్చటి పిక్కల దాకా ఎగసిన లంగా...

నరేంద్రలో ఒక్కసారిగా వినూత్న సంచలనం... నరనరాల్లో... మగసిరి గెలుపు కోసం విజృంభణ. భయం హుష్ కాకి...

ఒక్క క్షణం కూడా ఆ అనుభవం జారుకోవటాన్కి అలస్యం చేయలేదు. అనూహ్యమైన ఆ సంఘటనకు అరవింద నిద్రలోంచి మత్తుగా మూలిగి మొగుణ్ని లతలా అల్లుకుపోయింది.

ఎవరి ద్వారానో అనుభవ పాఠాలు నేర్చుకోవాలన్న భ్రమలో వున్న నరేంద్రకు... ప్రతి పురుషుడికి... భార్యే అనుభవాలకు ఆదికావ్యం కావాలి అన్న సత్యం మనసులో నాటుకుంది.

▼

## రవీనా ఛాన్స్ మధూకి!



షేప్ యోగ్ చిత్రంలో రిషీకపూర్ ప్రక్కన రవీనా టాండన్‌ని బుక్ వేశాడు రాజీవ్ కుమార్ చౌదరి. 'దివ్యశక్తి' ఫెయిల్ అయిన రోజున రాజీవ్ మద్రాస్ వెళ్లి మధుబాలను రవీనా స్థానంలో బుక్ వేసుకొనొచ్చాడు. అందుకు 'దివ్యశక్తి' కారణమా అని అడిగితే "అది హిట్ అయినా సరే నేను మధూని తీసుకొనేందుకు నిర్ణయించుకొన్నాను. రవీనాకు నేనిచ్చే సొమ్ము సరిపోనందువల్ల నా డేట్స్ మరొకరికి ఇచ్చింది. అందువల్ల 'మధూ అన్ని విధాలా నాకు పరిధిలో వుంటుంది" అని చెప్పాడాయన.